ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 308 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 01 నవంబర్ 2025

## వరంగల్ వరద ప్రాంతాల్లో
# సిఎం ఏరియల్ సర్వే

**అధికారుల్లో సమన్వయ లోపం**

**వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది**

**ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం**

**పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు**

**మృథి చెందిన వారికి 5లక్షల రిహారం**

**ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు**

**ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు**

**కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష**




**హనుమకొండ,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు.మిగతాది 2లో...



## దేశ ఐక్యత, సమగ్రతను
# కాపాడతా





**ఐక్యతా ప్రతిజ్ఞ చేసిన ప్రధాని మోదీ**

**సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం**

**గుజరాత్‌లోని స్టాట్యూ ఆఫ్ యూనిటీ వద్ద పటేల్‌కు ప్రధాని మోదీ నివాళి**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ

మిగతాది 2లో...

## అమెరికా-భారత్ మధ్య
# రక్షణ ఒప్పందం

**ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం**

**పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం**

**రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి**



**న్యూఢిల్లీ,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. మిగతాది 2లో...

## హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదలను
# రోడ్డుపాలు చేస్తున్నారు

**జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ రోడ్డు షో... కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం**

**హిట్లర్ నశించడం చూశామని, కాంగ్రెస్ ఎప్పటి వరకు ఉంటుందో చూస్తామని వ్యాఖ్య**

**జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు దెబ్బపడితే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండదన్న కేటీఆర్**

**హైదరాబాద్,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తరపున ఈరోజు రోడ్డు షో నిర్వహించారు. మరో పది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఓటింగ్ జరగనున్నందున, ఆయా పార్టీల ప్రచారం ఊపందుకుంది.మిగతాది 2లో...



## క్యాబినేట్ హోదాతో సలహాదారులుగా
### సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

**ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు**

**కేబినేట్ కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు**



**హైదరాబాద్,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ మిగతాది 2లో...

## భౌతికంగా హాజరుకావాల్సిందే

**వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..**

**నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు**

**వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ**






# మంత్రిగా అజారుద్దీన్

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు**

**హైదరాబాద్,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. మిగతాది 2లో...



## తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

**- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు**




## ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

**: జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి ప్రచారం**

**చనిపోతే పోటీలో నిలబెట్టవద్దనే**

**పీజేఆర్ చనిపోతే బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టిందని ఆగ్రహం**



**హైదరాబాద్,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరైనా మరణిస్తే వారి స్థానంలో పోటీ పెట్టకూడదనే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ పార్టీ తుంగలో తొక్కిందని ఆరోపించారు.మిగతాది 2లో...

# దేశ ఐక్యత, సమగ్రతను కాపాడతా

**(మొదటి పేజీ తరువాయి)**

గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నర్మదా నది ఒడ్డున ఉన్న 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద సర్దార్ పటేల్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన భారీ పరేడ్, సాంస్కృతిక ప్రదర్శనలు దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఏక్తా శపథ్' (ఐక్యతా ప్రతిజ్ఞ) చేశారు. "దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటానికి నా జీవితాన్ని అంకితం చేస్తానని ఈ రోజు ప్రతిజ్ఞ చేస్తున్నాను. జాతీయ ఐక్యతా స్ఫూర్తితో ఈ ప్రమాణం స్వీకరిస్తున్నాను. దేశ అంతర్గత భద్రతను కాపాడేందుకు కట్టుబడి ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో ప్రధాని మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అక్కడ నిర్వహించిన 'రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్'ను వీక్షించారు. ఈ పరేడ్‌లో బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ సహా వివిధ రాష్ట్రాల పోలీస్ బలగాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పటేల్‌కు నివాళులర్పించారు. "సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా భారత్ ఆయనకు నివాళులర్పిస్తోంది. దేశాన్ని ఏకీకరణ చేయడంలో ఆయన కీలక శక్తిగా నిలిచారు. జాతీయ సమగ్రత, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత ఎన్నో తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని మోదీ పేర్కొన్నారు. అనంతరం విడుదల చేసిన వీడియో సందేశంలో భారతదేశ ఏకీకరణ శిల్పిగా పటేల్‌ను అభివర్ణించారు. "భావజాల విభేదాలు ఉన్నవారితో కూడా కలిసి పనిచేసి, ప్రజలను ఏకం చేయడంలో సర్దార్ పటేల్‌కు సాటిలేని సామర్థ్యం ఉంది. ఆయన ప్రతి చిన్న విషయాన్ని గమనించి, దేశ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలను భాగస్వాములను చేసి, సంస్థానాలను దేశంలో విలీనం చేసి, భిన్నత్వంలో ఏకత్వం అనే మంత్రాన్ని భారతీయులలో మేల్కొల్పారు" అని ప్రధాని వివరించారు. భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రతను పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

# వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే

**(మొదటి పేజీ తరువాయి)**


ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

----

# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

## కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు



స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రెండేళు గా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

# క్యాబినేట్ హోదాతో సలహాదారులు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# అమెరికా-భారత్ మధ్య రక్షణ ఒప్పందం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# భౌతికంగా హాజరుకావాల్సిందే

## వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

**న్యూఢిల్లీ,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):**

వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే. ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశువైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# ఆ సంప్రదాయాన్ని బీఆర్ఎస్ తుంగలో తొక్కింది

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. గతంలో పీజేఆర్ మరణించినప్పుడు బీఆర్ఎస్ దుర్మార్గంగా వారి అభ్యర్థిని నిలబెట్టిందని మండిపడ్డారు. నగరానికి గోదావరి నీళ్లు తెచ్చిన ఘనత పీజేఆర్‌దేనని కొనియాడారు. అలాంటి పీజేఆర్‌పై పోటీకి దింపిన బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్‌లో కూడా సెంటిమెంట్‌ను నమ్ముకున్నారని ఆరోపించారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని ఎద్దేవా చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని గెలిపించిందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా ఈ ప్రాంతానికి వచ్చారా అని నిలదీశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నాయకులు వస్తే వారికి వాతలు పెట్టాలని ఓటర్లకు సూచించారు. నవీన్‌ను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని హామీ ఇచ్చారు.

# హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి పేదలను రోడ్డుపాలు చేస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ క్రమంలో కేటీఆర్ షేక్‌పేట డివిజన్‌లో ప్రచారం చేశారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్డు షో కొనసాగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, హిట్లర్ నశించడాన్ని చూశామని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నాళ్లు ఉంటుందో చూస్తామని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని, ఒకవేళ ఓటమి ఎదురైతే ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు నిలబడదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే హైడ్రా పేరుతో నిరుపేదల ఇళు కూల్చడమా అని ప్రశ్నించారు. ఒకప్పుడు ఇందిరమ్మ పేదరికాన్ని నిర్మూలించాలని నినదిస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి పేదోళ్లను రోడ్డున పడేస్తున్నారని విమర్శించారు.

మాగంటి సునీత మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఒక కుటుంబమని గోపీనాథ్ చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఎవరికీ భయపడవద్దని, ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు

# ఇందిర, పటేల్లకు సిఎం రేవంత్ నివాళి

**హన్మకొండ,అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఘనంగా నివాళి అర్పించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆ మహనీయుల చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**- తాహశీల్దార్‌కి రైతులతో కలిసి వినతి పత్రం అందజేసిన మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.**

**ఖానాపూర్ అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** గత రెండు రోజులుగా కురిసిన మొంథా తుఫాను ప్రభావం వల్ల మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలో వరి, పత్తి, మరియు మొక్కజొన్న, పంటలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. సీజన్ ప్రారంభం నుండి రైతులకు అవసరమైన యూరియాను తగినంత సరఫరా చేయనందువలన అత్యధిక ధరలకు బ్లాక్ మార్కెట్లో ఎరువులను కొని పంటలను కాపాడుకున్న రైతులకు గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోవడం జరిగింది. అయినప్పటికీ ప్రభుత్వము నుండి రైతులకు ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదు.ప్రస్తుతం పోగా మిగిలిన పంటలను శ్రమకోర్చి కాపాడుకున్న రైతులకు పెట్టుబడులు పూర్తిస్థాయిలో అయిపోయి పంట చేతికొచ్చే సమయంలో "మొంథా" తుఫాను రూపంలో సంభవించినటువంటి ఈదురుగాలులు భారీ వర్షాల కారణంగా పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టాన్ని




కలిగించింది.పడిపోకుండా నిలబడియున్న వరి పైరు సైతం తుఫాను ప్రభావం వలన గింజ గట్టి పడక తాలు రూపముగా మారి నష్టపోవడం జరుగుతుంది.కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని అందించాల్సిందిగా



బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. లేనిచో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రైతుల నుండి కాంగ్రెస్ పార్టీ తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనాల్సి వస్తుంది. యాసంగిలో ఇవ్వాల్సిన బోనస్ ని కింటాకి 500 రూపాయల చొప్పున వెంటనే విడుదల చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, గూగులోత్ లక్ష్మణ్ నాయక్, ఎస్కే మౌలానా, జాటోత్ బాలు నాయక్, వల్లేపు శ్రీను, మేకల కుమార్, ఆబోతు అశోక్, రాజు, తాజా మాజీ సర్పంచులు బాలకిషన్, సుమన్ సోమయ్య అశోక్, తాజా మాజీ ఎంపీటీసీలు పూలు, రామస్వామి, గ్రామ పార్టీఅధ్యక్షులు అశోక్ శ్రీనివాస్, తేజావత్ రెడ్యా, బాలు, ప్రవీణ్ రమేష్, నాయకులు ముద్దంగుల రవీందర్, బాబురావు, మల్లయ్య నరసింహ ప్రతాపరెడ్డి వీరేష్ కర్ర కృష్ణారెడ్డి వెంకట్ నారాయణ, గోడ దేవా పాలేల్లి జానయ్య, నామాల రవి, నాదెళ్ల సురేష్, పీసరి వెంకన్న అధిక సంఖ్యలో రైతులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

**● తొర్రూర్ క్యాంప్ కార్యాలయంలో మహనీయులకు నివాళులర్పించిన నాయకులు**

**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబా జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహనీయులు మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ జయంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఘనంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఇందిరాగాంధీ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ



రాజశేఖర్,కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య లు అన్నారు. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో దేశంలో ఉన్న ఇల్లు లేని



పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన ఐరన్ లేడీ ఇందిరా గాంధీ అని కొనియాడారు. భారత ఏకీకరణ శిల్పి ఇనుప మనిషిగా ప్రసిద్ధి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, నాయకులు భూసాని రాము,బి.వెంకన్న యాదవ్, గూడెల్లి రామచంద్రయ్య,చిదిరాల రవి, నడిగడ్డ మధు,జాటోతు రమేష్ నాయక్, బీకు నాయక్,నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

**సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతీ,యువకులు ముందుకు సాగాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు, ఐక్యమత్యంతో ఏదైనా సాధ్యం అవుతుంది**

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రన్ ఫర్ యూనిటీ 2కె,25, కార్యక్రమంలో యువతీ, యువకులతో ఉత్సాహంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీలు**

**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150,వ జయంతి పురస్కరించుకుని మహబూబాబాద్ పోలీస్, ఆధ్వర్యంలో నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ, 2కె రన్ ను "జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, లు జెండా ఊపి రన్ ప్రారంభించారు, నెహ్రూ సెంటర్, జనరల్ హాస్పిటల్, ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగిన ఈ రన్ లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, డీఎస్పీలు, పోలీస్ యంత్రాంగం, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానిక యువతీ, యువకులు, వాకర్స్,




ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగి ర్యాలీలో పాల్గొన్న వారితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గంలో యువతి, యువకులు, ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండి ప్రయాణిస్తే మెరుగైన సమాజం నిర్మాణం కోసం మరింత కృషి చేసినట్లు అవుతుందని ఆయన ఐడియాలజీ, యూనిటీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని సూచించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక మాట్లాడుతూ ఉక్కుమనిషి శ్రీ సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మెరుగైన సమాజం కోసం ఆయన చూపిన మార్గాన్ని ఐకమత్యంతో అనుసరించాలని సూచించారు, జిల్లావ్యాప్తంగా అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు వివిధ కార్యక్రమాల ద్వారా జరుపుకొని వారి యొక్క త్యాగాలను గుర్తుకు చేసుకున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐడియాలజీ ప్రకారం జిల్లాలో ఎలంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా జిల్లా కలెక్టర్ యంత్రాంగం ఎదుర్కొని సమస్యలను అధిగమించి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, అందులో భాగంగానే గతంలో వరదలు వచ్చిన సమయంలో యూరియా పంపిణీలో చేసిన కృషి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం జిల్లా యంత్రాంగం పకడ్బందీ ప్రణాళికతో రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని భవిష్యత్తులో కూడా ఇలా ముందుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాసరావు, విజయ ప్రతాప్, మోహన్, సిఐలు మహేందర్ రెడ్డి, సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్

**● మైనార్టీ వర్గాల్లో హర్షం**

**● సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నేత ఎం.డి. ఇబ్రహీం**

**షాద్ నగర్, అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో మాజీ క్రికెటర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహ్మద్ అజారుద్దీన్‌కు చోటు కల్పించడం పట్ల రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ కీలక నిర్ణయాన్ని స్వాగతిస్తూ మైనార్టీ నేత ఎం.డి. ఇబ్రహీం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ?అజారుద్దీన్‌కు మంత్రి పదవీ దక్కడం తమకు ఎంతో హర్షనీయమని ఎం.డి. ఇబ్రహీం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీ





వర్గానికి కేబినెట్‌లో స్థానం కల్పించడం చారిత్రక నిర్ణయమని అన్నారు. గత కొంతకాలంగా తెలంగాణ మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడంపై ప్రతిపక్షాల నుంచి విమర్శలు ఎదురయ్యాయని, నేడు సీఎం నిర్ణయంతో వారి విమర్శలకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. మైనార్టీల ఆకాంక్షలను గుర్తించి, ఈ వర్గానికి మంత్రి పదవి కల్పించడం చాల సంతోషం కలిగించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమం మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నామని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, కాంగ్రెస్ పార్టీకీ మైనార్టీల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నామని ఇబ్రహీం పేర్కొన్నారు.

# బుధరావుపేట మోడల్ పాఠశాలలో మెడికల్ క్యాంపు





**ఖానాపూర్ అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు డెంగ్యూ కేసుల మరియు సీజనల్ వ్యాధుల గురించి బుధరావుపేటలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి డెంగ్యూ మరియు మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు ఇవ్వడం జరిగింది. దోమల నివారణ మందులు సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో గ్రామ కార్యదర్శి రజితసహకారంతో తిమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు నీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేయడం జరిగింది. పైరేత్రిమ్ అనే మందు ఇండ్లలో స్ప్రే చేయించడం జరిగింది. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండరని ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే పాటించాలని నీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలు ప్లాస్టిక్ కప్పులు టీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటి డబ్బాలు డ్రమ్ముడు శుభ్రపరచాలని, కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని తెలియజేయడం జరిగింది.ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలని దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని కోరడం జరిగింది. సబ్ యూనిట్ ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ఏఎన్ఎం జ్యోతి,హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్,ఆశాలు జ్యోతి,భవాని, భారతమ్మ ,శాంత, లలిత మరియు కార్యదర్శి రజిత,గ్రామపంచాయతీ సిబ్బంది సురేష్ వీరన్న మొదలగువారు పాల్గొన్నారు.

# పంట నష్ట పోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలి

**● నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్**



**కురవి అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మొంథా తుఫాన్ బీభత్సం వలన పంట నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం సర్వే నిర్వహించి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి కోరారు. కొరవి మండల పరిధిలో మొంథా తుఫాన్ వలన నష్టపోయిన పత్తి,వరి పంటలను సిపిఐ బృందం పరిశీలించి, రైతాంగాన్ని ఓదార్చి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పత్తి రంగు మారిపోయి తీవ్రంగా రైతాంగం నష్టపోయారని, వరి చేతికొచ్చే దశలో తుఫాను తాకిడితో పంట కింద పడిపోయి రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, వెంటనే అధికార యంత్రాంగం సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కొరివి పట్టణ కార్యదర్శి తురక రమేష్, బుర్ర సమ్మయ్య కలగూర నాగరాజు, అప్పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ బాలికల వసతి గృహాంన్ని ఆకస్మిక తనఖి

**● ఎంపీడీఓ అద్వైత,ఎంపీవో సునీల్ రాజు**





**ఖానాపూర్ అక్టోబర్ 31,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని టీజీ ఎంఎస్ బాలికల వసతి గృహం బుధరావుపేట ను ఎంపీడీవో అద్వైత మరియు ఎంపీవో సునీల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. హాస్టల్ పిల్లలతో మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేసినారు. అలాగే పిల్లల గది కిచెన్ రూమ్ వంట రూమ్ మరియు వసతి గృహం చుట్టు పరిసరాలను పరిశీలించి విద్యార్థినీలతో మాట్లాడి స్టడీ కి సంబంధించిన విషయాల గురించి మాట్లాడినారు. ఈ కార్యక్రమలో బుధరావుపేట గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి రజిత మరియు టీజీఎంఎస్ బాలికల వసతి గృహం ఇన్చార్జ్ స్పెషల్ అధికారి పి మేనక మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ నర్సంపేట డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

**● ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**




**నర్సంపేట అక్టోబర్ 31(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ నర్సంపేట డిపో యందు విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు అవగాహన కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ మాట్లాడుతూ అవకతవకలు జరగకుండా ఆర్టీసీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించే లా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆర్టీసీలో తొలిసారిగా విజిలెన్స్ వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేపించి అందులో అందరిని భాగస్వాములు చేయాలనీ కోరారు. అనంతరం ఫైర్ ఆక్సిడెంట్ జరిగినప్పుడు ఏ విదంగా మంటలు ఆర్పివేయాలో సిబ్బందికి డెమో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి , అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ , గ్యారేజ్ సిబ్బంది, డిపో సూపరవైజర్ లు, సెక్యూరిటీ విభాగం గోవర్ధన్ మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొర్రూర్ ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ వారోత్సవాలు

**● సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన ఎం.ఎఫ్ విజయ్ కుమార్**






**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్ 31(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు టీజీఎస్ఆర్టిసి బస్ డిపోలో శుక్రవారం విజిలెన్స్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు కొనసాగుతుందని డిపో అధికారులు తెలిపారు. అవగాహన వారోత్సవాలలో భాగంగా ఇబ్బంది, కార్మికులతో ఎమ్ ఫ్ విజయ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు. డిపోలో విధులు నిర్వహించే వారందరికీ అవినీతి నిర్మూలన, సమగ్రత, లంచం ఇవ్వటం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎఫ్ విజయ్ కుమార్ తో పాటు ఎస్ టి ఐ రజిత, ఆర్టీసీ డిపో హెడ్ కానిస్టేబుల్ కే ఏ అశోక రెడ్డి, సూపర్వైజర్లు 20 మంది కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టం ఆడపిల్లలను వేధిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి

**- సమస్యపై నిమిషాల్లోనే స్పందించి, నిందితుడుపై చర్యలు తీసుకునేలా చేశాం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**





**గంగాధర అక్టోబర్ 31 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామంలో ఆడపిల్లలను వేధిస్తే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హెచ్చరించారు. గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను వేధించిన ఘటనలో శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఉన్న సమస్యల గురించి తనకు సమాచారం ఇవ్వాలని, పెద్దన్నలా అండగా ఉండి సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన గౌరవ చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి

**గంగాధర అక్టోబర్ 31 (పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఈరోజు ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రజా కార్యాలయం లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సభ్యులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోండి...

- సహకార రంగంలో కరీంనగర్ జిల్లా చరిత్ర సృష్టించింది.
- ప్రభుత్వం నూతన పాలకవర్గం ద్వారా బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తుంది.
- ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్,అక్టోబర్31(పీసీడబ్ల్యూ న్యూస్):** సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు.ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,ఎండి చంద్,షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి,హసీనా,అస్థాపురం రమేష్,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి...

- తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్న వెంటనే కొనుగోలు చేయాలి...
- ఈ తుపాన్ ఊహించలేనిది, రైతులకు జరిగిన నష్టం మాటల్లో చెప్పలేనిది.
- ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.
- రైతులను ఆదుకోవాలని కోరుతూ నేడు జిల్లావ్యాప్తంగా అన్ని మండల తహసిల్దార్లకు వినతి పత్రాల సమర్పణ.
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**కరీంనగర్ జిల్లా, అక్టోబర్31(పీసీడబ్ల్యూ న్యూస్):** అకాల వర్షానికి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అకాల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాడి మాట్లాడుతూ మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, వడ్ల కుప్పలు వరద తాకిడికి కొట్టుకపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు.ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయి, వారికి కన్నీళ్లను మిగిల్చిందన్నారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బంది పడ్డారని, మళ్లీ ఈ తుఫాను దెబ్బతో రైతుల బాధ వర్ణాతీతంగా మారిందని, వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల కు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు, పంట కొనుగోలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలుపై చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించిన తీరు మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు.. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే తాలూ, తరుగు తేమ పేరిట రైతాంగాన్ని వేధించకుండా, ఇబ్బంది పెట్టకుండా పంట ఏ స్థితిలో ఉన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ ఒకటో తేదీ శనివారం రోజున జిల్లావ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ఎమ్మార్వోలకు వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

**● ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు నాయకులు**




**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, చర్ల పద్మ, ఎండి చాంద్, బొబ్బిలి విక్టర్, దండి రవీందర్, అహ్మద్ అలీ, అష్రాఫ్,వంగల విద్యా సాగర్, చింతల కిషన్, రాజిరెడ్డి, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, బషీర్, భారీ, హసీనా, శిల్ప పాల్గొన్నారు.

# వాగులో ఇరుక్కున్న చెట్టు మొదలును జెసిబితో తొలగించండి

**తగ్గుముఖం పట్టిన ఈదుల వాగు వరద**

**- అధికారులు చెట్టు మొదలు తొలగించాలని కోరుతున్న స్థానికులు**



**తొర్రూరు ప్రతినిధి,అక్టోబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత నాలుగు రోజుల క్రితం పెను తుఫాన్ గా ఏర్పడి తెలంగాణరాష్ట్రం మొత్తం భారీ వర్షాలు పడటంతో జనజీవనం అస్తవ్యస్తం అయిన ఈ విషయం అందరికీ విదితమే. ఈ వర్షాల కారణంగా అనేక రూట్లో ఆర్టీసీ బస్సులు నడవక అనేక అవస్థలు పడిన ప్రయాణికులు. గురువారం వరకు రహదారులలోని వాగులు పొంగిపొర్లాటంతో సూర్యాపేట,నర్సంపేట,మహబూబాబాద్ రూట్లో వెళ్లే బస్సులు ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. తిరిగి వాగులు తగ్గుముఖం పట్టడంతో శుక్రవారం నుండి సూర్యాపేట, మహబూబాబాద్ రూట్లలో బస్సులను ప్రారంభించారు. తొర్రూరు నుండి నర్సంపేట వెళ్లే రూట్లో బస్సులు మాత్రం నడప లేక పోయారు. ఆర్టీసీ అధికారులు గుర్తురు ఈదుల వాగు భారీగా పొంగిపోరాటంతో శుక్రవారం కూడా బస్సులు నడవలేదు. శుక్రవారం సాయంత్రం వాగు తగ్గుముఖం పట్టినప్పటికీ వాగులో భారీ వృక్షం దుంగ వాగు కు అడ్డంగా నిలిచి కింద నుండి నీరు పోలేకుండా వంతెన పైనుంచి వెళ్తుందని స్థానికులు తెలిపారు అధికారులు పరిశీలించి జెసిబి సహాయంతో దుంగను తొలగిస్తే వాహనాలు నడిచే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: వినయ్ సన్నీ గౌడ్

**కేటీఆర్‌ని కలిసిన ఆస్ట్రేలియా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు**

**ప్రజా ఆదరణ ఉన్న నాయకుడు కేసీఆర్**

**కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరు**



**హైదరాబాద్ అక్టోబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ ఆస్ట్రేలియా యూత్ అధ్యక్షులు వినయ్ సన్నీ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలో తాను చేసే పార్టీ కార్యక్రమాలను గురించి వినయ్ సన్నీ గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా వినయ్ సన్నీ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కు దక్కుతుందని యువతకు ఉద్యోగ అవకాశాలు, బడుగు బలహీన వర్గాల వారికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసిన ఘనత కెసిఆర్ అని, ఎన్నికల సమయంలో ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్తారని, 42 శాతం రిజర్వేషన్లను అమలు పరచాలని, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని ఈ సందర్భంగా అన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మీలాంటి యువతకు పార్టీ లో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్, బిఆర్ఎస్ ఆస్ట్రేలియా విక్టోరియా కన్వీనర్ సాయిరాం కొప్పు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇండ్లు పథకం



**గంగాధర అక్టోబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో ఆడెపు మహేష్ గారి సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుడు ఆడ మహేష్ గారి ఇంటి నిర్మాణం లో భాగంగా ఈరోజు స్లాబ్ వేయడం జరిగింది. స్లాబు పూజాలో బూరుగుపల్లికి చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారికి మరియు గౌరవనీయులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి లబ్ధిదారుల తరపున మరియు కార్యకర్తల తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# అనాథాశ్రమంలో నిత్యవసర సరుకుల పంపిణీ

**పిల్లలకు అన్నదానం, దుప్పట్లు అందజేత**

**మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోతు బిందు**





**మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ రామచంద్రపురం కాలనీలోని అనాధాశ్రమంలో పిల్లలకు అన్నదానం, నిత్యవసర సరుకులతో పాటు, దుప్పట్లు పంపిణీ చేసిన మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ కుమారి ఆంగోతు బిందు, మరియు మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్ బోడ శ్రీను నాయక్,గుగులోత్ నెహ్రూ నాయక్, బాదే నాగన్న, అల్లూరి కిషోర్ వర్మ, గుండెబోయిన సూరయ్య యాదవ్ , అర్జున్ చౌహాన్, జంగం రవి, రాయల్ యూత్ డోర్నకల్ ఐక్యరాజ్, వినయ్, ఉదయ్ కుమార్ ,నందు,శంకర్,బొమ్మకంటి వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికీ గురై ఎండీ కరీం మృతి



**యాదాద్రి అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామానికీ చెందిన ఎండీ కరీం (50) అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం విద్యుత్ ఘాతానికీ గురై మృతిచెందారు. మృతుడు ట్రైలర్ గా పని చేస్తున్నాడు.మృతుడికి ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. బీద కుటుంబం అని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు రిటైర్డ్ ఏఈ చల్లా రగోత్తం రెడ్డి

**నెక్కొండ అక్టోబర్ 31(పి.సి.డబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంనికి చెందిన బండా రంజన్ రెడ్డి వారి ప్రథమ కుమారుడు బండ అఖిల్ రెడ్డి -సాహితి రెడ్డి ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రిటైర్డ్ ఏఈ చల్లా రగోతంరెడ్డి, కర్కాల రవీందర్ రెడ్డి, గట్ల వరుణ్, రాపాక సుధాకర్,తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఐక్యతా మార్చ్...

**- 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర.**

**- నిజాం నిరంకుశ అరాచక పాలన నుంచి తెలంగాణ కు విముక్తి కల్పించిన గొప్ప నేత పటేల్...**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**







**కరీంనగర్,అక్టోబర్31(పీసీడబ్ల్యూ న్యూస్):** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కరీంనగర్ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్ నుండి చేపట్టిన ఐక్యత మార్చ్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ ఉద్యమం ఐక్యత మార్చ్ అని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయాత్మక నాయకత్వం,దౌత్య నీతి, జాతీయ ఐక్యత పట్ల అచంచలమైన నిబద్ధత తరతరాలకు స్ఫూర్తినిస్తేనే ఉంటాయని, ఆయన వారసత్వానికి నివాళిగా, ఏకత్వం స్ఫూర్తిని పెంచడం ఈ వేడుక ముఖ్యఉద్దేశమన్నారు.స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 560కి పైగా చిన్న రాజ్యాలను భారత దేశంలో విలీనం చేసి, దేశాన్ని ఏకం చేయడంలో పటేల్ కీలక పాత్ర పోషించారన్నారు. ముఖ్యంగా నిజాం నిరంకుశ పాలనలో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించిన గొప్ప నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. భారతదేశపు 'ఉక్కు మనిషి' అని. దేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, హోంమంత్రిగా ఆయన చూపిన దార్శనికత, ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా ఈ రోజును "జాతీయ ఐక్యతా దినోత్సవం" గా అధికారికంగా జరుపుతోందన్నారు.. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మన దేశం ఎంత భిన్నంగా ఉన్నా.. భిన్నత్వంలో ఏకత్వం అనే స్ఫూర్తిని పెంపొందించడమేనన్నారు.ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ పటేల్ కలలుగన్న ఐక్యతను కొనసాగించడానికి.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అక్టోబర్ 31, 2015న "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక బంధాలను పెంచడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ, . ఈ సంవత్సరం వేడుకల థీమ్ కూడా భిన్నత్వంలో ఏకత్వంగా నిర్ణయించారనని తెలిపారు.దేశవ్యాప్తంగా ప్రత్యేక వేడుకలు సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకలు రెండేళ్లపాటు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సర్దార్ పటేల్ సమైక్య భారత దేశం దర్శనీకతను ప్రధానమంత్రి నరేంద్ర మోది కొనసాగిస్తున్నారని, వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ దిశలో విజయవంతంగా ప్రయాణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, కొట్టే మురళీకృష్ణ , బేతి మహేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, యూనిటీ మార్చ్ ప్రోగ్రాం కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ , మైనార్టీ మూర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బల్వీర్ సింగ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, నాయకులు పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, రాజు, తాజా మాజీ కార్పొరేటర్లు పెద్దపెల్లి జితేందర్, వంగల పవన్, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఓదెలలో 2కె రన్

**● యువత, పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: సీఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ● 200 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్న రన్ ఫర్ యూనిటీ**









**పెద్దపల్లి జిల్లా.ఓదెల: అక్టోబర్ 31 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామంలో శుక్రవారం ఉదయం సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ - 2కె రన్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పోత్కపల్లి పోలీసు ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత దేశ ఏకీకరణకు నాంది పలికిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన నాయకత్వంలో దేశంలోని 500 పైగా రాచరిక రాష్ట్రాలు భారత యూనియన్‌లో కలవడం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచే ఘట్టం అన్నారు.అలాగే యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత విలువలు పెంపొందాలని సూచించారు. రన్నింగ్, క్రీడా కార్యకలాపాలు శారీరక,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు.యువత గంజాయి, సైబర్ నేరాలు వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాంతి పావురం ఎగరవేయడంతో రన్ ప్రారంభమైంది. సుమారు 200 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జయంతి వేడుకలు




**చిట్యాల, అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినము పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు.పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి ఒక మనిషి కాదని శక్తి అని ఉక్కుమనిషి అని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాట పటిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ఒక ప్రత్యేకత ఉందని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ఐక్యత కావాలని చెప్పేసి ఎన్నో పోరాటాలు చేసి నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి రాష్ట్రం సిద్ధించే వరకు కొట్లాడిన వ్యక్తి అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నీలం రవీందర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, రాజు, శివ వాణి, దివ్య , సాగర్, రామస్వామి ఫిజికల్ డైరెక్టర్ అశోక్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేషనల్ స్థాయిలో బహుమతి అందుకున్న పేదింటి అమ్మాయి

**● ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదింటి అమ్మాయిని అభినందించండి**




**తొర్రూరు ప్రతినిధి, అక్టోబర్31 (పీసీడబ్ల్యూ న్యూస్):** అదృష్టం అనేది అందరికి కలిసి రాజు అని అంటారు. నేషనల్ స్థాయిలో బహుమతి అందుకోవాలంటే శ్రమ, కృషి, పట్టుదల ఎంతో అవసరం దానికి తోడు ఏకాగ్రత కూడా ఉండాల్సిందే. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఒక పేదింటి అమ్మాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి దాటుకుంటూ నేషనల్ స్థాయి వరకు ఎదగటం మామూలు విషయం కాదు. నేషనల్ క్విజ్ కాంపిటీషన్ లో ప్రతిభ కనపరిచిన తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు వీరు. హెచ్ఐవి, ఎయిడ్స్, టీబి మలేరియా, హెచ్ బి ఎస్ ఏ జి, హెచ్ సి వి మరియు ఇతర ఆరోగ్య అంశాలపైన శుక్రవారం నాగాలాండ్ లోని దిమాపూర్ లోని ట్రిస్ టో కాలేజీలో లో 4 రాష్ట్రాలతో శుక్రవారం నేషనల్ స్థాయి క్విజ్ కాంపిటీషన్ ఎన్ ఎ సి ఓ (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ )ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దీనిలో హనుమకొండ జిల్లా కాజీపేట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కడిపికొండ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని చి. మాటేటి దీక్ష ప్రథమ స్థానాన్ని సాధించి అడిషనల్ సెక్రెటరీ డైరెక్టర్ జనరల్ ఎన్ ఎ సి ఓ ఐఏఎస్ అధికారిని హాకిలి జి మోని చేతులమీదుగా లక్ష రూపాయల బహుమతి మరియు ట్రోఫీ ని బహుమతి గా పొందిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎ.వెంకటరెడ్డి, తో పాటు డాక్టర్ ఏ అప్పయ్య అభినందనలు తెలియజేయడం జరిగింది.జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అన్ని రాష్ట్రాలతో పోటీ పడి శుక్రవారం మన హనుమకొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రథమ స్థానాన్ని సాధించడం జిల్లా గర్వకారణం గా భావిస్తున్నామని అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ టి మదన్మోహన్రావు అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ విద్యార్థిని తో పాటు తోడుగా జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి పాల్గొన్నారు.

# జాగృతి జనం బాట ఎవరికోసం.?

**● కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్...**



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇన్ని సంవత్సరాలు మీకోసం పనిచేసిన కార్యకర్తలను మీరు వేధించిన తరువాత బాగున్నారా.? లేదా అని ఓదార్చడం కోసమా.? లేక వారిని నమ్ముకొని ఉన్న కుటుంబాల నోటినుండి శాపనార్థాలు వినడం కోసమా.?మీ వల్ల భూములు నష్టపోయిన రైతుల కోసమా.?మీవల్ల, కార్యకర్తలే కాదు....మీ నియోజకవర్గ ప్రజలతో పాటు... తెలంగాణలో ఉన్నటువంటి అనేకమంది యువతి యువకుల ఆవేదన వినడం కోసమా.?ఎందుకో చెప్పమంటారా.? శూన్యమైన మీ రాజకీయ జీవితాన్ని మళ్లీ తెరపైకి తేవడానికి, పాత తరం నాయకులను కనీసం పట్టించుకోకుండా... కొత్త తరం కార్యకర్తలను మీ పంచన చేర్చుకొని, లేని బాధ్యతలను సృష్టించి వారికి కట్టబెట్టి వాళ్లని మభ్యపెడుతున్నానని మీకు మాత్రమే తెలుసు. కొత్త తరం నాయకులు మాత్రం మేము అందలం ఎక్కినామని అక్కడ గెంతులేస్తున్నారు. పాపం వారికి మీ గురించి...తెలియదు. బీసీ వాదం నడుస్తున్న ఈ తరుణంలో కూడా బీసీలకు పదవులు ఇచ్చినట్టే ఇచ్చి, కీరోలు పోషించే వారిలో మాత్రం రావులనే పెట్టుకుంటున్నారు. మిమ్ములను ఎవరు నమ్మరు.ఆకస్మాత్తుగా పాను డబ్బాముందు ప్రత్యక్షమై పాన్ కట్టించుకోవడం, రోడ్డు వైపున ఉండే అతి పేద వాళ్ళ షాపుల్లోకి వెళ్లడం, రాజకీయంగా అధికారంలోకి రావడం కోసం మాత్రమే... మీరు ముందుగానే రాసుకున్న స్క్రిప్ట్ ప్రకారం జాగ్రత్త వహించి ఎవరిని కలవాలో... ఎవరిని కలువకూడదో ఇప్పటికే రంగం సిద్ధం చేసుకుని తెలంగాణలో మళ్ళీ ఒకసారి హడావిడి చేయడానికి మాత్రమే తప్ప.... నిజంగా బీసీల ఉన్నతి కోసం లేక పేద వర్గాల అభివృద్ధి కోసం జరిగిన జనం బాట కాదు అని నేను ఘంటాపదంగా చెప్పదలుచుకున్నాను, జాగృతి హఠావో.... తెలంగాణ కో బచావో అని కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ అన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల రైతులు నష్టపోయారు

- నష్టపరిహారం ఇవ్వాలని బీజేపీ డిమాండ్





**ఆత్మకూరు అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మకూరు మండల పరిధిలోని ఆత్మకూరు, కామారం, తిరుమలగిరి తదితర పలు గ్రామాల్లో మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల వరి, పత్తి పంటలు నీటమునిగి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారు. ఈ నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ "మొంథా తుఫాన్ కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ప్రతి ఎకరానికి ?50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం దేశమంతటా రైతులకు రక్షణగా పనిచేస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయక రైతులను నిర్లక్ష్యం చేస్తోంది," అని విమర్శించారు. అలాగే, ఇటీవల కురిసిన వర్షాలతో చేతికొచ్చిన వరి పంటలు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసి రైతులకు తగిన సహాయం అందించాలని, అలాగే వ్యవసాయ అధికారులను అన్ని గ్రామాలకు పంపి పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బయ్యు పైడి, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు బూర దశరథం, భయ్యా శ్రీనివాస్, కుక్కల కుమారస్వామి, బూర రామనాథం, టెంకురాల రామారావు, దూధాటి తిరుపతి, మాసంపెల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్‌కు నిండా మునిగిన రైతన్నలు



**నెక్కొండ అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పొర్ గ్రామంలో ముంథా తుఫాన్ 24 గంటల అకాల వర్షానికి నేల పాలైన నోట్లోకి వచ్చిన వరి ధాన్యం రైతన్న ఆరుగాల కష్టం చేసి పెట్టుబడి పెట్టి తీరా పంట కోసే సమయానికి నేల రాలిపోయిన బియ్యం గింజలు దేశానికి అన్నం పెట్టే రైతన్న విలపించిన దాఖనాలు చరిత్రలో చాలా ఉన్నాయి. అందులో ఇది కూడా ఒకటి రైతన్న నష్టపోతున్నటువంటి పరిస్థితిలో కూడా మళ్లీ ఇంకోసారి నష్టం పోవేమో ఉద్దేశంతోటి మళ్ళీ వ్యవసాయాన్ని చేయడానికి ముందుకు రావడం జరుగుతుంది. అలాంటి రైతన్నకి అకాల వర్షంతో నేరరాలి పోయిన వడ్ల గింజలను వరి పొలాన్ని చూసి గుండె తరుక్కుపోతుంది. రైతన్న కన్నీరు మున్నూరుగా ఏడుస్తున్న పరిస్థితి వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో అతి భారీగా కూర్చున్న 193 సెంటీమీటర్ల వర్షపాతం 24 గంటల పాటు కురవడంతో నేలరాలిన మొత్తం వరిసెలు,ప్రజా పరిపాలన కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రతి రైతుకు కూడా నష్టపరిహారం అందే విధంగా రైతు కష్టాన్ని తెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వము, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతన్న విలపిస్తున్నాడు . రైతు మెచ్చిన రైతులకు సంబంధించిన ప్రజా ప్రభుత్వంలో రైతుకు నష్టాన్ని ఎంతో కొంతైనా ఆసరాగా నిలవాలని వరంగల్ జిల్లా నెక్కొండ మండల రైతాంగం కోరుకుంటుంది. వారిలో కొందరు రైతులు గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ ఐలయ్య గౌడ్ ,కొయ్యడ రాజు గౌడ్, చిరబోయిన ఏకాంబరం, పిట్టల రాజు, తొగరు సంపత్, గ్రామ రైతులు చాలామంది ఉన్నారు.

# నేటి నుండి మండలాలలో అంబులెన్స్ సేవలు

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- మండలాల బాధ్యులకు అంబులెన్స్‌లను అప్పజెప్పిన ఎమ్మెల్యే



**షాద్ నగర్,అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** షాద్ నగర్ నియోజకవర్గంలోని ఫరూక్ నగర్, కొత్తూరు, కొందుర్గు కేశంపేట నందిగామ ఉమ్మడి మండలాలకు ఒక్కో అంబులెన్స్ చొప్పున లిమ్స్ శంషాబాద్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నేటినుండి సేవలు అందుబాటులోకి వచ్చాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల అంబులెన్స్ బాధ్యులకు వాటిని అప్పచెప్పారు. ఇటీవల విజయదశమి పండుగ రోజున అంబులెన్స్‌ను నూతనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్ దానికి సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేసి వారికి శిక్షణను అందజేసి నేడు పూర్తిస్థాయిలో మండలాలకు సేవల కోసం వారికి స్వాధీన పరిచినట్లు ఎమ్మెల్యే చెప్పారు. శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రి యజమాని రామరాజు సహకారంతో ఈ అంబులెన్స్ సేవలను పేద ప్రజలకు ఉచితంగా పెట్టేందుకు ముందుకు రావడం విశేషమని తెలిపారు. తన రాజకీయ అభివృద్ధి తో పాటు అనేక అంశాల్లో సహకరిస్తూ నియోజకవర్గ ప్రజలకు తమ వంతు సహకారం అందించే విధంగా అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి పేదవాడు ఈ అంబులెన్స్ సేవలను ఉచితంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యల కృష్ణ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, జంగ నర్సింహులు, హరినాథ్ రెడ్డి, గూడ విరెష్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, కొత్తూరు కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనుర్ బస్వం, సురేష్ రెడ్డి, జాకరం చంద్ర శేఖర్, యెన్నం శ్రీధర్ రెడ్డి , గిరి యాదవ్, చంద్ర పాల్ రెడ్డి, కొప్పునుర్ ప్రవీణ్ త్రిప్పిశెట్టి కర్ణకర్, కొమ్ము కృష్ణ, బాధేపల్లి సిద్దార్థ, జాంగారి రవి, హైదర్ ఘోరీ, నెహ్రూ నాయక్, రాజు నాయక్, సుమన్ నాయక్, అన్వర్, అప్పరెడ్డిగూడ మల్లేష్,భాస్కర్ గౌడ్, లింగారెడ్డి గూడ అశోక్, ఖదీర్,సీతారాం, సుఖ్య నాయక్, రాందాస్ నాయక్, బసప్పా, నాగి సాయిలు, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే...

**సామినేని రామారావు హత్య బాధాకరం**

**కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం చేతగానితనం**

**హత్యా రాజకీయాలు చేసేది ఎవరో అందరికీ తెలుసు**

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 31 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామినేని రామారావు హత్య చాలా బాధాకరమని, నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావులు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత చరిత్ర చూసుకుంటే కాంగ్రెస్ ఎప్పుడూ హింసా రాజకీయాలను ప్రేరేపించడం, ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టలేదని, విచారణ పూర్తికాకుండానే కాంగ్రెస్సే హత్య చేసిందని కొంతమంది రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనం అని అన్నారు. హత్య జరిగిన సంఘటన తెలియగానే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించి హుటాహుటిన పోలీస్ అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలియజేశారు. పాతర్లపాడులో జరిగిన హత్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించాలని చూస్తున్న సిపిఎం నాయకుల వైఖరి బాధాకరం వారి వైఖరిని ఖండిస్తున్నాం, పచ్చ కామెర్ల వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉంటుందన్న చందంగా... హత్యా రాజకీయాలు చేసేది ఎవరు, ఏమిటి, అనేది ఒక్కసారి గత చరిత్ర చూస్తే గోకినేపల్లి, తెల్లారిపల్లి గుర్తుకొస్తుందన్నారు. ఈ జిల్లాలో జరిగిన అనేక ఘటనలు చూస్తే ఎవరు హత్య రాజకీయాలు చేస్తున్నారనేది ఇట్టే తెలిసిపోతుందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ పెద్దలు జరిగిన ఘటనను కావాలని పక్కదారి పట్టించడం చేస్తున్నారని విమర్శించారు. జరిగిన ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆ చర్యను ఖండిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ దోషులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారన్నారు. వెంటనే పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో పోలీస్ వారు క్లూస్ టీం, స్నిఫర్ డాగ్స్ ను రంగంలోకి దింపారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతుంది అని ఇలాంటి చర్యలకు దిగింది అని సీపీఎం జిల్లాస్థాయి నాయకులు విమర్శలు చేయడం శోచనీయం అన్నారు. వారి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు హింస గురించి మాట్లాడే నైతిక హక్కు ఆ పార్టీ వారికి లేదన్నారు. హింస అనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి వ్యతిరేకం. అది జిల్లా ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఈరోజు పాతర్లపాడులో జరిగిన హత్యకు కాంగ్రెస్ పార్టీకి గాని అక్కడ లోకల్ నాయకులకు గాని ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. దోషులు ఎవరైనా ఎంతటి వారైనా అతిత్వరలోనే పట్టుకొని శిక్షపడే విధముగా చూస్తామని, ఆ విధముగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. రాజకీయాలను మరి దిగజారుడుగా శవరాజకీయా లుగా మార్చడం సిగ్గుచేటు అన్నారు. ఈ జిల్లాలో హింసతోనే ఏదైనా సాధించవచ్చని, హింసను నమ్మిన ఆ పార్టీ వారే హింసకు పాల్పడ్డారు తప్ప మరొకటి కాదన్నారు. సమాజాన్ని కలుసితం చేయాలని మరే పార్టీ చూడలేదని, సిపిఎం పార్టీ తప్పించి మరే పార్టీ కూడా హింసను ప్రోత్సహించదన్నారు. 42 ఏళ్లుగా జిల్లా రాజకీయాలు చూస్తున్నా వారితోనే ప్రారంభమైన హింసా రాజకీయాలు వారితోనే అంతం అయ్యాయి అని అనిపిస్తుంది ప్రస్తుత రాజకీయాలు చూస్తే తెలుస్తుందన్నారు. దోషులు ఇంకా దొరకని ఈ ఘటనలో రాజకీయ ఆరోపణలు చేయడం చాలా పెద్ద దుర్మార్గమైన రాజకీయ చర్య అన్నారు. ముందుగానే ఊహించుకొని దుమ్మెత్తి పోస్తే రాజకీయ ప్రయోజనం వస్తుందని చేసే ఆరోపణలు ఇది రాజకీయాల్లో మంచి పద్ధతి కాదన్నారు. నిజానిజాలు బయటకు వచ్చే అంతవరకు వారికి ఓపిక ఉండాలన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి పై ఇలాంటి ఆరోపణలు చేయడం, విమర్శలు చేయడం మానుకోవాలన్నారు. రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. పోలీస్ లు వారి పని వారు చేస్తున్నారు. కచ్చితంగా దోషులను బయటకు తీస్తారు అప్పటి వరకు మీరు తొందరపడి ఆరోపణలు చేయరాదన్నారు. సిపిఎం పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం తప్పనిసరిగా మండలాలకు వెళ్ళాలి

**ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను తనిఖీ చేయాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి.**



**కర్నూలు అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి వారం తప్పనిసరిగా మండలాలకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా శుక్ర వారం పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎనర్జీ, నెడ్ క్యాప్, హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, మైన్స్ అండ్ జియాలజీ, సంక్షేమ శాఖలు, మున్సిపాలిటీలు,పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు కేటాయించిన మండలాలకు ప్రతి వారం తప్పనిసరిగా వెళ్లి, ఆస్పత్రులు, పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్వాడీ సెంటర్లు, సచివాలయాలను తనిఖీ చేయాలన్నారు. ఆస్పత్రుల్లో ప్రజలకు వైద్యసేవలు అందుతున్న తీరు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, హాస్టళ్లలో పిల్లలకు కల్పిస్తున్న వసతుల పరిస్థితి, అంగన్వాడీ ల్లో పౌష్టికాహారం, సచివాలయాల్లో సేవలు అందిస్తున్న తీరు, వ్యవసాయ,ఉద్యాన శాఖలకు సంబంధించి పంటల పరిస్థితి,మైక్రో ఇరిగేషన్ అమలు, రైతులకు అనుబంధ ఆదాయంగా గొర్రెలు, మేకల యూనిట్లు మంజూరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత వర్గాల వారికి అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అక్షరాస్యత పెంచే విధంగా కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయా మండలాల్లో ఉన్న సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లకు 15 రోజులకు ఒకసారి ఏ ఎన్ ఎం లతో పాటు డాక్టర్ ను కూడా పంపాలని కలెక్టర్ డీఎంహెచ్ఓ ను ఆదేశించారు. హాస్టల్ లలో తాగునీరు, నాణ్యమైన భోజనం, విద్యా బోధన, టాయిలెట్ ల నిర్మాణం ముఖ్యమైన అంశాలని, వీటిపై ప్రత్యేక దృష్టి ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రూరల్ లో ఉన్న హాస్టల్ లలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ ల నిర్మాణానికి ఆర్ డబ్ల్యూఎస్, అర్బన్ లో ఉన్న హాస్టళ్లకు మున్సిపల్ కమిషనర్ లకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. బిసి హాస్టళ్లలో రూ.89 లక్షలతో చేపడుతున్న మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీఈ డబ్ల్యూఐడిసి అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని "ఏపీఈ డబ్ల్యూఐడిసి" అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, హాస్టళ్లలో సెప్టిక్ ట్యాంకు లను క్లీన్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హాస్టళ్లలో మూడు నెలలకు ఒకసారి ముళ్ళ పొదలు, పిచ్చి చెట్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డిపివో,మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో పదవ తరగతిలో ఉత్తీర్ణత శాతం బాగుందని, అదే విధంగా బిసి హాస్టళ్లలో కూడా పదవతరగతి లో ఉత్తీర్ణతా శాతం పెరగాలని శాతాన్ని పెంచాలని కలెక్టర్ బిసి వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. వైద్య ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, శానిటేషన్ ల సమస్యలు, ఫీడ్ బ్యాక్ కోసం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4299 ను హాస్టళ్లలో ప్రదర్శించాలని కలెక్టర్ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు,మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.




# నేమకల్లులో గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమీక్షా

**అకస్మిక తనికి చేసిన, హౌసింగ్ పీడీ యం.శైలజ**

**బొమ్మనహల్ అక్టోబర్ 31(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న సందర్భంలో బొమ్మనహల్ మండలం పరిధిలోని నేమకల్లు గ్రామస్తులు 143 మంది అర్జీదారులు కొత్త ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులు సమర్పించగా, అవి పి.జి.ఆర్.ఎస్,నమోదు చేయబడ్డాయి. ఈ అర్జీలను క్షేత్రస్థాయిలో మరియు ఆన్‌లైన్ ద్వారా పరిశీలించగా, 102 మంది అర్హులుగా,41 మంది గతంలో గృహపథకంలో లబ్ధి పొందినవారిగా అనర్హులుగా గుర్తించారు. అర్హత పొందని కొంతమంది 1100 కాల్ సెంటర్ ద్వారా అసంతృప్తి వ్యక్తం చేయడంతో, నేమకల్లు సచివాలయంలో 102 మంది అర్హులైన లబ్ధిదారులలో అందుబాటులో ఉన్న 25 మందిని కలసి సమావేశం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద అర్హుల వివరాలు నమోదు చేసి ఇళ్ల మంజూరుకు చేపడు తుందని,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని (పీడీ) ఎం.శైలజ ఈ సమావేశంలో లబ్ధి దారులకు తెలియ జేశారు,ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ,ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ప్రతి అర్హుడికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ మునివేలు, హౌసింగ్,ఏ.ఈ,వాసంతి,వీఆర్వో సచివాలయ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# రిషబ్ పంత్ దారుణంగా విఫలం



ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో అద్భుతంగా రాణించిన రిషబ్ పంత్ గాయంతో రెస్ట్ మోడ్‌లోకి వెళ్లాడు. ఈ క్రమంలో ఇండియా ఏ కెప్టెన్‌గా రీఎంట్రీ ఇచ్చిన రిషబ్ పంత్.. దక్షిణాఫ్రికా ఏతో జరిగిన తొలి అనధికారిక మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. అంటే, 99 రోజుల తర్వాత తిరిగి వచ్చిన పంత్ కేవలం 20 బంతుల్లోనే ఔటయ్యాడు. ఓపెనర్ ఆయుష్ మాత్రే అర్ధ శతంక మాత్రమే చేయగలిగాడు. మరే ఇతర బ్యాట్స్‌మెన్స్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేకోయారు. ఇది పర్యాటక జట్టుకు మొదటి ఇన్నింగ్స్‌లో 75 పరుగుల ఆధిక్యాన్ని ఇచ్చింది. ఇంగ్లాండ్‌తో జరిగిన నాల్గవ టెస్ట్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు టీమ్ ఇండియా వెటరన్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ గాయపడ్డాడు. ఆ తర్వాత దాదాపు మూడు నెలలు ఆటకు దూరంగా ఉన్నాడు. అక్టోబర్ 30న బెంగళూరులో ప్రారంభమైన దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మొదటి అనధికారిక మ్యాచ్‌లో అతను తిరిగి మైదానంలోకి అడుగుపెట్టాడు. దక్షిణాఫ్రికా ‘ఏ’ తొలి ఇన్నింగ్స్‌లో 309 పరుగులకు ఆలౌట్ అయింది. మ్యాచ్ రెండో రోజు ఇండియా ‘ఏ’ తొలి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బాగా రాణిస్తాడని భావించారు. కానీ, అతను 20 బంతుల్లో రెండు ఫోర్లతో సహా 17 పరుగులు మాత్రమే చేసి 234 పరుగుల వద్ద ఔటయ్యాడు. ఇండియా ‘ఏ’ తొలి ఇన్నింగ్స్‌లో 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఆతిథ్య జట్టు తరపున ఆయుష్ మాత్రే మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు. ఇండియా ఏ ఓపెనర్లు ఆయుష్ మాత్రే , సాయి సుదర్శన్ జట్టుకు అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరు మొదటి వికెట్‌కు 90 పరుగులు జోడించారు. ఈ సమయంలో ఆయుష్ వేగంగా పరుగులు సాధిస్తూ, 76 బంతుల్లో 10 ఫోర్లతో 65 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ 94 బంతుల్లో 3 ఫోర్లతో 32 పరుగులు చేశాడు. ఆయుష్ బదోని 47 బంతుల్లో 5 ఫోర్ల సహాయంతో 38 పరుగులు చేశాడు. ఇతర బ్యాట్స్‌మెన్స్ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ప్రేనేలన్ సుబ్రాయెన్ 5 వికెట్లు పడగొట్టి అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ అద్భుతమైన ఫస్ట్ క్లాస్ రికార్డును కలిగి ఉన్నాడు. ఇండియా ఏ కెప్టెన్ రిషబ్ పంత్ ఇప్పటివరకు 73 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. 66 ఇన్నింగ్స్‌లలో, అతను 47.06 సగటుతో 5365 పరుగులు చేశాడు. వాటిలో 13 సెంచరీలు, 27 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రెండవ ఇన్నింగ్స్‌లో అతని నుంచి బలమైన ప్రదర్శన కోసం జట్టు ఆశిస్తుంది.

# 2వ టీ20లో భారత్ పరాజయం

**కుప్పకూలిన టీమిండియా టాపార్డర్**

**హాఫ్ సెంచరీతో ఆదుకున్న అభిషేక్ శర్మ**

**మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం**

**ఖాతా కూడా తెరవని ముగ్గురు బ్యాటర్లు**





ఆస్ట్రేలియా రెండో టీ20 మ్యాచ్‌లో భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను ఆపడానికి చాలా ప్రయత్నించారు, కానీ ఆస్ట్రేలియాను 4 వికెట్ల విజయానికి అడ్డుకోలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కేవలం 125 పరుగులు మాత్రమే చేసింది, చిన్న లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 40 బంతులు మిగిలి ఉండగానే సాధించింది. ఆస్ట్రేలియా ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌ల ఓపెనింగ్ జోడీ కేవలం 4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా స్కోరును 50 దాటించారు. హెడ్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి అవుట్ కాగా, కెప్టెన్ మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 46 పరుగులు చేసి దూకుడుగా ఆడారు. ఈ సమయంలో మార్ష్ 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడానికి చాలా ప్రయత్నించారు. బుమ్రా 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, మరో ఎండ్‌లో చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసినప్పటికీ, చాలా పరుగులు సమర్పించుకున్నాడు. భారత జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే పెద్ద స్కోరు చేయగలిగారు. అభిషేక్ దూకుడుగా ఆడుతూ 68 పరుగులు చేయగా, హర్షిత్ రాణా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 35 పరుగులు చేశాడు, కానీ బౌలింగ్‌లో చాలా పరుగులు ఇచ్చాడు. హర్షిత్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించాడు. ఆస్ట్రేలియా తమ సొంత మైదానంలో భారత జట్టును %u%20 మ్యాచ్‌లో ఓడించడం ఐదు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా చివరిసారిగా డిసెంబర్ 2020లో సిడ్నీలో తమ సొంత మైదానంలో భారత్‌ను ఓడించింది. ఇది టీ20 ఇంటర్నేషనల్‌లో ఆస్ట్రేలియాకు టీమ్ ఇండియాపై 12వ విజయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20లో టీమిండియా కుప్పకూలింది. పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడిన భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు. ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు. మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు. అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా రాణించడంతో టీమిండియా గౌరవ ప్రథమైన స్కోర్ అందగలిగింది. లేదంటే 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే శుభ్‌మన్ గిల్‌ను అంపైర్ ఔటివ్వగా రివ్యూతో బయటపడ్డాడు. కానీ మూడో ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(5)ను హాజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే సంజూ శాంసన్(2)ను నాథన్ ఎల్లీస్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ వెంటనే సూర్యకుమార్ యాదవ్(1), తిలక్ వర్మ(0)లను ఒకే ఓవర్‌లో హాజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. సూర్యకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ జోష్ ఇంగ్లీస్ వదిలేసాడు. కానీ మరుసటి బంతికే సూర్య ఈజీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో తిలక్ వర్మ వికెట్ పారేసుకున్నాడు. అక్షర్ పటేల్ క్రీజులోకి రాగా.. టీమిండియా పవర్ ప్లేలో 4 వికెట్లకు 40 పరుగులే చేసింది. ఆచితూచి ఆడిన అక్షర్ పటేల్(7) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో భారత్ 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిల్లో హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. తనదైన శైలిలో బౌండరీలు బాదిన అభిషేక్..23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో హర్షిత్ రాణా కూడా పరుగులు రాబట్టాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు 56 పరుగులు జోడించిన తర్వాత హర్షిత్ రాణాను గ్జేవియర్ బార్ట్‌లెట్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్ దూబే(4), కుల్దీప్ యాదవ్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. వరుణ్ చక్రవర్తి(0) సాయంతో అభిషేక్ శర్మ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నాథన్ ఎల్లిస్ అద్భుతమైన యార్కర్‌తో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా రనౌటవ్వడంతో భారత్ 125 పరుగులకు కుప్పకూలింది.

# అభిషేక్ అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ



మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ అర్ధశతకంతో అతను ప్రత్యేక రికార్డును నెలకొల్పాడు. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. భారత బ్యాటింగ్ తడబడుతుండగా, అభిషేక్ కంగారూ బౌలర్లను తీవ్రంగా దెబ్బతీశాడు. అభిషేక్ మాత్రం పూర్తిగా వేరే పిచ్‌పై ఆడుతున్నట్లు అనిపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను చేరాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2024లో గ్రాస్ ఐలెట్‌లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. 2007లో దర్బన్‌లో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అభిషేక్ 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఆస్ట్రేలియాలో ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ. గతంలో, సూర్యకుమార్ యాదవ్ 2022 %u%20 ప్రపంచ కప్‌లో జింబాబ్వేపై ఇదే ఘనతను సాధించాడు. మ్యాచ్ విషయానికొస్తే, మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా భారతదేశంపై గట్టి పోటీనిచ్చింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 13 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. హేజిల్‌వుడ్ శుభ్‌మాన్ గిల్‌ను ఐదు పరుగులకు అవుట్ చేశాడు. ఆ తర్వాత అతను ఒక పరుగు మాత్రమే చేసిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తిలక్ వర్మను హాజిల్‌వుడ్ అవుట్ చేశాడు. అతను ఖాతా కూడా తెరవలేకపోయాడు. భారత జట్టు 7.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 49 పరుగుల వద్ద ఇబ్బందుల్లో పడింది. ఆ తర్వాత అభిషేక్ శర్మ 33 బంతుల్లో 35 పరుగులు చేసిన హర్షిత్ రాణాతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

# టీమ్‌ఇండియా మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలు



ఏడుసార్లు ఛాంపియన్స్ ఆస్ట్రేలియాను సెమీఫైనల్ ?లో ఓడించిన భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని అసాధారణ పోరాటంతో ఛేదించిన భారత్, మహిళల క్రికెట్‌లోనే చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. ఈ అద్భుత విజయం తర్వాత టీమ్‌ఇండియా డగౌట్ భావోద్వేగంతో నిండిపోయింది. దాదాపు అందరు ప్లేయర్లు ఎమోషనలై ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసింది. అనంతరం భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఇది మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయవంతమైన ఛేదన. చరిత్రాత్మక విజయం సాధించిన మహిళల జట్టుపై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ, మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, యువరాజ్ సింగ్ తదితరులు భారత్‌ను అభినందించారు. ‘గొప్ప విజయం ఇది. ముందుండి నడిపించిన జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అభినందనలు. శ్రీ చరణి, దీప్తి శర్మ మీరు బంతితో అద్భుతం చేసి జట్టును ఆటలో నిలిపారు. త్రివర్ణ పతాకం గర్వంగా ఎగిరేలా చేయండి’ అని సచిన్ ఎక్స్‌లో పోస్టు చేశాడు. ‘వెల్‌డన్ టీమ్‌ఇండియా’ అని మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు షేర్ చేశాడు. ‘టీమ్‌ఇండియా అద్భుతమైన జట్టు. ఫైనల్ మ్యాచ్‌కు ఆల్ ది బెస్ట్’ అని సూర్య ఇన్‌స్టాలో స్టోరీ పెట్టాడు.’ఎప్పటిలాగే ఇది మరో సెమీఫైనల్. ఇందులో గెలిచి ఈజీగా ఫైనల్‌కు చేరుకుంటామని ఆస్ట్రేలియా భావించి ఉంటుంది. కానీ సంచలనం సృష్టించేందుకు ఇదే అసలైన అవకాశం అని మన అమ్మాయిలు అనుకున్నారు. విమర్శలన్నింటికీ చెక్ పెడుతూ, అసలైన ఆట చూపించారు. అమ్మాయిల జట్టు పట్ల గర్వంగా ఉంది’ అని సెహ్వాగ్ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. ‘మన అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు. మహిళల జట్టు పట్ల గర్వంగా ఉంది. ఫైనల్‌లోనూ ఇలాగే అదరగొట్టేయండి’ అని హర్భజన్ రాసుకొచ్చాడు.’ స్కోర్ బోర్డులోని నెంబర్ల కంటే కొన్ని విజయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఇది ఒకటి. అంతటి ఒత్తిడిలో ప్రపంచం మొత్తం చూస్తుండగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిజమైన నాయకురాలిలా ప్రశాంతత, ఆత్మవిశ్వాసంతో ఆడింది.

# కన్నీరు పెట్టుకున్న జెమిమా..

ఆస్ట్రేలియాపై మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్‌లో భారత్‌కు రికార్డు విజయాన్ని అందించిన తర్వాత జెమిమా రోడ్రిగ్జ్ తన పేరును క్రికెట్ అభిమానుల హృదయాల్లో, మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జెమిమా చేసిన పని భారత క్రికెట్ అభిమానులకే కాకుండా, ఆమె తండ్రికి కూడా గర్వించదగిన క్షణం. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించిన తర్వాత తండ్రీకూతుళు కలిసిన ఆ క్షణం భావోద్వేగంగా మారింది. భారత్‌కు విజయం అందించిన తర్వాత జెమిమా రోడ్రిగ్జ్ ఒక వీడియో బయటపడింది. అందులో ఆమె తన తండ్రిని కౌగిలించుకుని ఏడుస్తూ కనిపించింది. వీడియోలో కనిపించిన కన్నీళ్లు ఒక తండ్రి, అతని కుమార్తె ఆనందానికి సంబంధించినవి. అవి గర్వంతో కూడిన కన్నీళ్లు. ఇలాంటి రోజు కోసమే, ఇలాంటి అనుభూతి కోసమే జెమిమా తండ్రి తన కూతురును క్రీడాకారిణిగా మార్చారు. ఇలాంటి రోజు కోసమే జెమిమా బ్యాట్‌ను తన చేతుల్లోకి తీసుకుంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో అన్ని కలలు, ఉద్దేశాలు ఒక్కసారిగా నెరవేరడంతో తండ్రి, కూతురు ఇద్దరూ తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. తన తండ్రిని కౌగిలించుకుని జెమిమా రోడ్రిగ్జ్ అలా ఏడ్వడం మొత్తం కథను చెప్పింది. అయితే, జెమిమా ఈ భావోద్వేగ క్షణాలు తండ్రితోనే ఆగలేదు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఆ భావోద్వేగంలో ఆమెను కౌగిలించుకున్నాడు. తండ్రి తర్వాత జెమిమా తన తల్లిని కౌగిలించుకుని కూడా వీడియోలో భావోద్వేగానికి లోనైంది. అదే విధంగా ఆమె కుటుంబంలోని మిగిలిన వారిని కూడా కౌగిలించుకుంది. మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్ గెలవడం అంత సులభం కాదు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తోంది. ఛేజింగ్ మొదట్లోనే 13 పరుగులకే షఫాలీ, 59 పరుగులకే స్మృతి మంధాన వికెట్లను కోల్పోయింది. ఇద్దరు కీలక ఆటగాళ్ల వికెట్లతో భారత జట్టుపై సంకట పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అప్పుడే జెమిమా తన కెరీర్‌లోనే కాదు, ప్రపంచకప్‌లో కూడా మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. నంబర్ 3లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన జెమిమా రోడ్రిగ్జ్ చివరి వరకు అజేయంగా నిలిచి, జట్టుకు ఫైనల్ టికెట్ సాధించిపెట్టింది. భారత్ గెలవడానికి 339 పరుగులు చేయాల్సి ఉండగా, 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసింది. ఇందులో జెమిమా రోడ్రిగ్జ్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 127 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడింది. ఈ ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్‌కు జెమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది.



# 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమి!



టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే రేర్ రికార్డ్‌కు బ్రేక్ పడింది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడి శివమ్ దూబే అరుదైన ఘనతను అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రేర్ రికార్డ్‌కు తాజాగా బ్రేక్ పడింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఈ పరాజయంతో శివమ్ దూబే 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. శివమ్ దూబే ఆడిన గత 37 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. ఈ రికార్డ్‌తోనే అతన్ని అందరి టీమిండియా లక్కీ ఛార్మ్‌గా పరిగణిస్తారు. కానీ ఆసీస్ పేస్ జోష్ హజెల్ వుడ్ దెబ్బకు లక్కీ ఛార్మ్‌కు కూడా ఓటమి తప్పలేదు. ఈ జైత్రయాత్రకు బ్రేక్ పడినా.. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడిగా శివమ్ దూబే నిలిచాడు. శివమ్ దూబే తర్వాత పాస్కల్ మురుంగి 27 మ్యాచ్‌లు గెలవగా.. జస్ప్రీత్ బుమ్రా 24 మ్యాచ్‌లు విజయం సాధించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాజా పరాజయంతోనే బుమ్రా జైత్రయాత్రకు కూడా బ్రేక్ పడింది. 019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శివమ్ దూబే..ఇప్పటి వరకు 43 టీ20లు ఆడాడు. ఇందులో వరుసగా 37 మ్యాచ్‌లు గెలిచాడు. 2019 డిసెంబర్‌లో త్రివేండ్రం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో శివమ్ దూబే చివరిసారిగా ఓటమిని ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత తాజా మ్యాచ్ వరకు తాను ఆడిన ప్రతీ మ్యాచ్ టీమిండియా గెలిచింది. గత రెండేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకుంటున్న శివమ్ దూబే.. భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024, ఆసియా కప్ 2025 జట్లలోనూ సభ్యుడిగా ఉన్నాడు. జస్ప్రీత్ బుమ్రా 2021 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ చేతిలో చివరిసారిగా ఓడాడు. ఆ తర్వాత తాను ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించింది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాళ్లుశివమ్ దూబే - 37 మ్యాచ్‌లు (2019-2025)పాస్కల్ మురుంగి - 27 మ్యాచ్‌లు (2022-2024)జస్ప్రీత్ బుమ్రా - 24 మ్యాచ్‌లు (2021-2025)మణీష్ పాండే - 20 మ్యాచ్‌లు (2018-2020)మహ్మద్ షెహ్జాద్ - 19 మ్యాచ్‌లు (2016-2021)

# సీఎం రేవంత్ రెడ్డితో బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ భేటీ



బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమయ్యారు. గురువారం సాయంత్రం ముంబైలో వీరి భేటీ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తానని సల్మాన్ ఖాన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో వీరిద్దరి మధ్య జరిగిన చర్చల పూర్తి వివరాలు బయటకు రానప్పటికీ, తెలంగాణ ప్రతిష్ఠను ప్రపంచ స్థాయిలో ఇనుమడింపజేసే అంశాలపై చర్చించినట్లు సమాచారం.ఈ సమావేశంలో సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ.. (తెలంగాణ రైజింగ్) అనే సందేశాన్ని ప్రపంచ నలుమూలలకూ తీసుకెళ్తానని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన చెప్పినట్లు తెలుస్తోంది.ఇటీవల కాలంలో సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కావడం ఇది రెండోసారి. గత జులై నెలలో ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ కూడా ముఖ్యమంత్రిని కలిసి, రాష్ట్ర ప్రభుత్వ జ్యూరీ అవార్డు ప్రకటించినందుకు వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు సల్మాన్ ఖాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖుల ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆకర్షించడం, రాష్ట్ర ప్రతిష్ఠను పెంచడంలో భాగంగానే ఈ సమావేశాలు జరుగుతున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# సక్సెస్ అయితే సీనియర్లకు మంచి ఆప్షనే!



సీనియర్ హీరోలకు హీరోయిన్లు ఎంపిక అన్నది ఎంత కష్టంగా మారుతుందో చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి, నాగార్జున, బాలకృష్ణ, వెంకటేష్ లాంటి స్టార్లకు హీరోయిన్లు సెట్ చేయడం ప్రతీసారి సమస్యగా మారుతోంది. దీంతో తీసుకున్న వారినే మళ్లీ మళ్లీ తీసుకోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో నయనతార, త్రిషలనే రిపీట్ చేయాల్సిన సన్నివేశం ప్రతీసారి కనిపిస్తోంది. అనుష్క లాంటి 40 ఏళ్లు దాటి నటి ఉన్నా? దర్శకులు ఎందుకనో ఆమెవైపు చూడటం లేదు. మిల్కీ బ్యూటీ తమన్నా కూడా సీరియర్లకు సై అంటున్నా? ఆమెని కూడా అశ్రద్ధ చేస్తున్నారు. కన్నడిగి మరో ఆప్షన్ గా: తప్పుదు అనుకుంటే? తప్ప మిల్కీ వైపు ఎవరూ వెళ్లడం లేదు. ఆమెను ఓ ఐటం భామగానే పరిమితం చేస్తున్నారు. ఆషికా రంగనాథ్, సంయుక్తా మీనన్ లాంటి వారు మరిన్ని సక్సస్ లు అందుకుంటే? సీనియర్లకు సరితూగుతారు. ప్రస్తుతం ఈ భామలు సీనియర్లతో కొన్ని సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాళ్ల సరసన చేరడా నికి కన్నడిగి శ్రీనిధి శెట్టి కూడా సిద్దంగా ఉంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రంలో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా ఎంపికైన సంగతి తెలిసిందే. ఏరికోరి మరీ ఎంపిక చేసారు: గురూజీ చాలా మంది భామల్ని పరిశీలించి చివరిగా ఆ ఛాన్స్ శెట్టి బ్యూటీకి ఇచ్చారు. ఈ బ్యూటీ తెలుగింట ఇప్పుడి ప్పుడే ఫేమస్ అవుతుంది. ఇటీవల రిలీజ్ అయిన %-%హిట్ 3%-% తో మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈ అమ్మడు కూడా అందాల ఆరబోత కంటే నటనకు ఆస్కారం ఉన్న పాత్రలే చేస్తుంది. గురూజీ సినిమాల్లో హీరోయిన్ల పాత్రలకు పెద్ద పీట వేస్తారు. హీరోకు ధీటుగా హీరోయిన్ పాత్రలను డిజైన్ చేస్తారు. శ్రీనిధి పెర్ఫార్మర్ కావడంతో ఏరికోరి మరీ ఎంపిక చేసారు. ఆయన చేతుల్లో పడ్డ హీరోయిన్లు కూడా వెలుగులోకి వచ్చారు. గ్లామర్ పాత్రలకు నో: ఈ సినిమా హిట్ అయితే గనుక శ్రీనిధికి మంచి పేరు వస్తుంది. అవకాశాలు పెరుగుతాయి. యువ హీరోలతో పాటు, సీనియర్ హీరోలకు శ్రీనిధి మంచి ఆప్షన్ గా మారుతుంది. కెరీర్ పరంగా శ్రీనిధి గురూజీ ఇచ్చిన అవకాశాన్ని గొప్పగా భావిస్తోంది. ఇతర భాషల్లో కొన్ని చిత్రాల్లో గ్లామర్ పాత్రల్లో నటించాలని చాలా అవకాశాలు వచ్చినా? శ్రీనిధి వాటిని సున్నితంగా తిరస్కరించింది. ప్రస్తుతం తెలుగు సినిమాలపై దృష్టి పెట్టి పని చేస్తోంది.



# డాడ్ ఫ్రెండ్ ప్రోత్సాహంతో హీరోయిన్ గా!

మాలీవుడ్ బ్యూటీ మమితా బైజు టాలీవుడ్ లో సినిమాలు చేయకముందే యువతలో ఫాలోయింగ్ సంపాదించిన బ్యూటీ. మాలీవుడ్ అనువాద చిత్రం %-%ప్రేమలు%-%తోనే బోలెడంత ఫేమస్ అయిపోయింది. అప్పటి నుంచి అమ్మడికి యువతలో మంచి క్రేజ్ ఏర్పడింది. ఇటీవల రిలీజ్ అయిన డ్యూడ్ తోనూ మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇందులో అమ్మడు ప్రదీప్ రంగనాథ్ కు జోడీగా నటించి మెప్పించింది. ఈ సినిమా ఇప్పటికే 100 కోట్ల క్లబ్ లో చేరింది. తమిళ సినిమా అయినా తెలుగు ప్రేక్షకులకు బ్రహ్మరథం పట్టడంతో ఇంత పెద్ద విజయం సాధ్యమైంది. డాక్టర్ కాబోయి యాక్టర్: దీంతో మమిత పేరు మరోసారి నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. ఇక తెలుగు లో అవకాశాలు రావడం పెద్ద విషయం కాదు. ఇప్పటికే కొన్ని అవకాశాలు కూడా వచ్చినా రిజెక్ట్ చేసింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రలు మాత్రమే పోషించాలి అనే కండీషన్ తో పని చేస్తుంది. ఈ నేపథ్యంలో గ్లామర్ పాత్రల్లో నటించే అవకాశాలను మమిత రిజెక్ట్ చేసినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఈ బ్యూటీ గురించి తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. మమితా బైజు తండ్రి డాక్టర్. సొంతంగా ఓ క్లినిక్ కూడా ఉంది. %ూశ్రీంశీ =ఋం% - విశాల్ సినిమాకు డైరెక్టర్స్ అసోసియేషన్ చెక్..! బేబి డాక్టర్ గా ఫేమస్: మమిత క్లినిక్ కి వెళ్లిన సమయంలో బేబి డాక్టర్ అని పిలిచేవారట. రోగం నయం అయిన తర్వాత పేషెంట్లు తండ్రికి కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చిన వారిని చూసి ఓ కుమార్తెగా తానెంతో గర్వపడేదాన్ని అన్నారు. ఆ కారణంతో తాను కూడా తండ్రిలా డాక్టర్ అవ్వాలని కలలు కనేదట. కానీ అనుకోకుండా సినిమాల్లోకి రావడంతో ఆ కల చెదిరి పోయిందంది. 9వ తరగతి చదువుకుంటోన్న సమయంలో సర్వోపరి బాలక్కాన్ సినిమాలో నటించే అవకాశం వచ్చిందిట. ఆ చిత్రాన్ని నిర్మించేది కూడా తండ్రి స్నేహితుడు కావడంతో అవకాశం ఈజీగా వచ్చిందంది.నటిగా అమ్మడి ప్రయాణమలా: ఆ సినిమా తర్వాత ఆడిషన్ కు వెళ్లమని ప్రోత్సహించేవారుట. అలా వెళ్లడం సహా తొలి సినిమా రిలీజ్ అనంతరం చాలా అవకాశాలు వచ్చాయంది. అలా నెమ్మదిగా నటన అలవాటుగా మారిందంది. నటనంటే చిరాకు పడే మమితా నటనపై ఇష్టం పెంచుకున్నట్లు తెలిపింది. కాలక్రమంలో మ్యాకప్ అలవాటు గా మారడంతో ఇంట్లో ఉన్న సమ యంలో కూడా అప్పుడప్పుడు మ్యాకప్ వేసుకునేదట. అప్పటి నుంచి నటిగా స్థిరపడాలి అనే ఆలోచనతోనే ప్రయాణం మొదలు పెట్టినట్లు తెలిపింది. ఈ బ్యూటీ ఇప్పటి వరకూ మాలీవుడ్ లోనే ఎక్కువ సినిమాలు చేసింది. తమిళ్ లో రెండు..మూడు సినిమాలు చేసింది. ప్రస్తుతం దళపతి విజయ్ హీరోగా నటిస్తోన్న జన నాయగన్ లోనూ నటిస్తోంది.

# హత్య చేసినా ఓకే.. కానీ అబద్ధం చెబితే ఊరుకోను: తమన్నా



ప్రముఖ నటి తమన్నా తన వ్యక్తిగత సంబంధాలు, భాగస్వామిలో ఉండాల్సిన లక్షణాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక బంధంలో తాను ఏ విషయాన్ని అస్సలు సహించలేదో స్పష్టం చేశారు. అబద్ధం చెప్పడం తనకు ఏమాత్రం నచ్చదని, దాన్ని తట్టుకోలేనని కుండబద్దలు కొట్టారు.ఇటీవల 'యువా'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ, "నాకు అబద్ధాలు చెప్పేవాళ్లను చూస్తే అస్సలు సహించలేను. ఏదైనా తప్పు జరిగినా, సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉంటాను. అవసరమైతే మీరు ఒక హత్య చేసినా దాన్ని కప్పిపుచ్చడానికి నేను సాయం చేస్తానేమో (నవ్వుతూ). కానీ, అబద్ధాలు చెప్పే వారిని మాత్రం నేను భరించలేను" అని అన్నారు.ఆమె ఇంకా వివరిస్తూ, "నా ముఖం మీదే అబద్ధం చెప్పి, దాన్ని నేను నమ్మేంత మూరు?రాలిని అని అవతలి వారు అనుకున్నప్పుడు నాకు చాలా కోపం వస్తుంది. సమస్య కేవలం అబద్ధం చెప్పడం కాదు, అవతలి వారు మనల్ని అంత తెలివితక్కువ వారని భావించడమే అసలు సమస్య" అని తమన్నా తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు.గతంలో తమన్నా, నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. 2023లో 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్ సిరీస్ ప్రమోషన్ల సమయంలో వీరిద్దరూ తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించారు. తరచూ పలు కార్యక్రమాలకు, పార్టీలకు కలిసి హాజరయ్యారు. అయితే, ఇటీవలే వీరిద్దరూ విడిపోయినట్లు వార్తలు వచ్చాయి.గతంలో ఓ ఇంటర్వ్యూలో కూడా తమన్నా మాట్లాడుతూ, తాను ఒక గొప్ప జీవిత భాగస్వామిగా మారేందుకు ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు. "ఎవరి జీవితంలోకి నేను వెళ్లినా, వారు గత జన్మలో ఏదో పుణ్యం చేసుకున్నందుకే నేను దొరికానని భావించాలి. ఆ అదృష్టవంతుడి కోసం నేను నన్ను నేను తీర్చిదిద్దుకుంటున్నాను" అని ఆమె చెప్పడం గమనార్హం. తాజా వ్యాఖ్యలతో బంధంలో నిజాయతీకి ఆమె ఎంత విలువిస్తారో స్పష్టమవుతోంది.

# ట్రంప్ ట్వీట్ ని పబ్లిసిటీకి వాడిన అడివి శేష్..!



కాదేది కవితకు అనర్హం అని అన్నట్టుగా కాదేది సినిమా పబ్లిసిటీకి అనర్హం అని మన తెలుగు యాక్టర్స్ చెబుతున్నారు. వాళ్ల వాడకం ఎలా ఉంది అంటే ఏకంగా సినిమా ప్రమోషన్ కోసం అమెరికా ప్రెసిడెంట్ ని కూడా వాడుతున్నారు. సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం కోసం ఎలాంటి ప్లాట్ ఫాం ని వదలట్లేదు యాక్టర్స్. ఇంతకీ విషయం ఏంటంటే టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్ లేటెస్ట్ గా అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ట్వీట్ ని తన సినిమా ప్రమోషన్స్ కి వాడుకున్నాడు.ట్రంప్ త్వరలో జీ 2 కన్వినింగ్ ఉంటుందని ఎక్స్ లో పెట్టగా దానికి అడివి శేష్.. జీ 2 మాసివ్ ముందు డెకాయిట్ ఎక్స్ ప్లోషన్ ఉందని రిప్లై ఇచ్చాడు. అడివి శేష్ ఇచ్చిన రిప్లై ట్రంప్ చూసే ఛాన్స్ ఉండకపోవచ్చు కానీ జీ 2 అని ట్రంప్ పెట్టింది అది గూఢచారి 2 అన్నట్టు తను ఫీలి ఇలా డెకాయిట్, జీ 2ల ప్రమోషన్ ని ట్రంప్ ట్వీట్ ద్వాకా వాడటం అది కేవలం అడివి శేష్ వల్లే అయ్యింది.అడివి శేష్ ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్నాడు. అందులో ఒకటి డెకాయిట్ కాగా.. మరొకటి జీ2 అదే గూఢచారి 2. డెకాయిట్ ఒక లవ్ స్టోరీ విత్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతుంది. ఈ సినిమాను షానీల్ డియో డైరెక్ట్ చేస్తున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా అసలైతే డిసెంబర్ 25 క్రిస్మస్ కి రిలీజ్ అనుకున్నారు కానీ ఇప్పుడు ఆ సినిమాను మార్చి 19కి రిలీజ్ వాయిదా వేశారు.

ఇక అడివి శేష్ అండ్ టీం గూఢచారి సీక్వెల్ గా %+%2 కోసం రెండేళ్లుగా షూటింగ్ చేస్తూనే ఉన్నారు. తెలుగు తెర మీద పర్ఫెక్ట్ రా ఏజెంట్ మూవీని చూపించేలా వారి ప్రయత్నాలు జరుగుతున్నాయి. జీ 2 సినిమాలో వామిక గబ్బి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ రెండు సినిమాలు కూడా నెక్స్ట్ ఇయర్ రిలీజ్ కాబోతున్నాయి. అడివి శేష్ సినిమాలు ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తాయి. కానీ సినిమా సినిమాకు అతను తీసుకునే టైం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తుంది. ఐతే టైం తీసుకున్నా సరే మంచి అవుట్ పుట్ తో ఆడియన్స్ ని మెప్పించాలని ప్రయత్నిస్తాడు అడివి శేష్. మరి డెకాయిట్, జీ 2 ఈ రెండు సినిమాలతో అడివి శేష్ ఎలాంటి రిజల్ట్ అందుకుంటాడో చూడాలి.

ఈమధ్య సినిమా తీయడం కన్నా ఆ సినిమా గురించి ఆడియన్స్ లో డిస్కషన్ ఉండేలా చేయడం పెద్ద పనిగా మారింది. అందుకే మేకర్స్ సినిమా తీయడమే కాదు ప్రమోషన్స్ విషయంలో కూడా సీరియస్ ప్లానింగ్ తో వస్తున్నారు. ఎలా అయితే అడివి శేష్ ట్రంప్ ట్వీట్ కి సంబంధం లేకపోయినా కామెంట్ పెట్టాడో అలా సినిమాకు రిలేటెడ్ అయినా కాకపోయినా సందర్భాన్ని వాడుకోవాలని ఫిక్స్ అయ్యారు.